



# కరపత్రం

SINCE 2014

గురువారం మే 21, 2026 | సంపుటి : 2 | సంచిక : 219 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## జిల్లాలకు కూడా ఐటీ విస్తరణ

### 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన



హైదరాబాద్,మే20 :
ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు.
నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు.
అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో
## ప్రజలంతా అప్రమత్తం కావాలి



- కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా
- దిశానిర్దేశర చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు




హైదరాబాద్,మే20 :
తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలోప్రజలంతాఅప్రమత్తంగాఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపైప్రత్యేకశ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రులవరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయంఅందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా
### -బండి సంజయ్



హైదరాబాద్:
భాజపా లో ప్రతిఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను చివరి కోరిక ఏంటని అడిగితే.. చనిపోయిన తర్వాత భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని చెప్పారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో సంజయ్ మాట్లాడారు. బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా సంజయ్ స్పందిస్తూ.. "కేసీఆర్ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. ఫామ్‌హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది.. ఆ కుటుంబ పాలనను అంతం చేసింది మేమే. అందుకే మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారు. కన్నకొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా? విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా." అని బండి సంజయ్ అన్నారు.



మిగతాది 2లో

### విద్యారంగంలో పెట్టుబడులకు
## ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు

- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం
- నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

న్యూఢిల్లీ,మే 20 :
విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.



### గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై
## సింగరేణి ఆసక్తి

- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ

న్యూఢిల్లీ,మే 20 :
బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు .

మిగతాద్ది 2 లో



2లో..

## ఆసిఫాబాద్ గడ్డపై
## 'ఇందిరమ్మ పండుగ'

- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కొమరం భీమ్ ఆసిఫాబాద్,మే20 :
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు.





## సీఎం, మంత్రుల పేరుతో వసూళ్లు.. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

మేడ్చల్:
సీఎం, మంత్రుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ శంకర్ రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లా శివ్వంపేటకు చెందిన సంతోష్ గుప్తా మేడ్చల్ పరిధి మునీరాబాద్ లో ఆర్.ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ యజమానికి ఫోన్ చేసి.. 5 విల్లాలు అమ్మి డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో బాధితుడు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. నిందితుడిపై నిఘా పెట్టి అరెస్ట్ చేసినట్టు ఏసీపీ తెలిపారు. కాంగ్రెస్ నాయకుడిని అంటూ సంతోష్‌గుప్తా చాలా మందికి భూ వివాదాల్లో సెటిల్‌మెంట్లు చేసినట్టు ఆరోపణలున్నాయి. కుత్బుల్లాపూర్, కొంపల్లి, సుచిత్ర మేడ్చల్‌లో బాధితుల నుంచి డబ్బు వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి.

### సైబర్ నేరగాళ్లకు 'ఘోస్ట్' సిమ్ కార్డులు..
## 66 మంది అరెస్ట్

హైదరాబాద్:
సైబర్ నేరగాళ్లకు సిమ్‌కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 3.0'లో భాగంగా 13 రాష్ట్రాల్లో పోలీసులు దాడులు నిర్వహించారు.




2లో..

## జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

మొదటిపేజీ తరువాయి

**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం** కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

### గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై
## సింగరేణి ఆసక్తి

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగంలో పెట్టుబడులకు
## ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని
ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

### ఆసిఫాబాద్ గడ్డపై
## 'ఇందిరమ్మ పండుగ'

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరగాళ్లకు 'ఘోస్ట్' సిమ్ కార్డులు..
## 66 మంది అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ఘోస్ట్ సిమ్‌కార్డులతో దేశవ్యాప్తంగా 76 సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. 18 బృందాలతో ఏడు రోజులపాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. మొత్తం 1,194 ఘోస్ట్ సిమ్‌కార్డులు గుర్తించి.. వాటిలో 544 స్వాధీనం చేసుకున్నారు.
సైబర్ నేరగాళ్లకు 20 మంది పీవోఎస్ ఏజెంట్లు సహకారం అందించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 10 మంది వొడాఫోన్ ఐడియా, ఏడుగురు ఎయిర్‌టెల్, ముగ్గురు జియో పీవోఎస్ ఏజెంట్లను అరెస్ట్ చేశారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, యూపీ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, హరియాణా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్‌లో 'ఆపరేషన్ ఆక్టోపస్' కొనసాగింది. సిమ్ కోసం వచ్చిన వారికి తెలియకుండా మరో సిమ్ యాక్టివేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం
### ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

## కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు
### మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం

కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి
కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన మరోసారి విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశాలకు వెళ్లే ముందు అధికారిక అనుమతులు, వీసా వివరాలు పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన
### సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు

గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్మకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం
### కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి

జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్వీత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్వీత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక
### పేలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఔ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఘాక్షు రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

## పర్యాక రంగానికి ప్రోత్సాహం
### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వెళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగ పడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ: ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బైపాస్ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఓ లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను చందుపట్ల గ్రామానికి చెందిన జమ్మల లక్ష్మీకాంత్, సంగారెడ్డికి చెందిన వనపర్తి ప్రమోద్‌గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు
### అధికారులను ఆదేశించిన కలెక్టర్

నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలించాలన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఇక జాప్యం వద్దు ..
# రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి పరిష్కరించాలి

-- రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్
-- అక్రెడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ప్రకటన బిల్లులపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి
-- జర్నలిస్టుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి



**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, మే 20:**
రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయవద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. సంవత్సరాలుగా అపరిష్కృతంగా కొనసాగుతున్న జర్నలిస్టుల సమస్యలను ఈ నెల 23న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదన్నారు. ఈ కాలంలో దాదాపు ముప్పైకి పైగా మంత్రివర్గ సమావేశాలు జరిగినప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను అజెండాలో చేర్చి సమగ్రంగా చర్చించలేదని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు సమాజానికి నాలుగో స్థంభంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నప్పటికీ వారి సమస్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
జర్నలిస్టులకు అత్యంత ముఖ్యమైన అంశమైన అక్రెడిటేషన్ కార్డుల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు గడిచినా కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాకపోవడం విచారకరమన్నారు. జీవో 252 జారీ చేసిన తర్వాత కూడా అనేక సవరణలు, అభ్యంతరాలు, కోర్టు కేసులు రావడంతో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని చెప్పారు. నాలుగు నెలల వ్యవధిలోనే మూడు సవరణలు చేయాల్సి రావడం ప్రభుత్వ నిర్ణయాల్లో స్పష్టత లేదనే విషయాన్ని సూచిస్తోందన్నారు.
అక్రెడిటేషన్ కార్డులు లేకపోవడం వల్ల జర్నలిస్టులు అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ సమావేశాలు, ఇతర పరిపాలనా అంశాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు తమ గుర్తింపు కార్డుల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వేలాది మంది జర్నలిస్టులు తమ సొంత ఇంటి కల నెరవేరాలని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎలాంటి వివాదాలు లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా ఇళ్ల స్థలాల కేటాయింపు చేపట్టాలని ఆయన కోరారు.
జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశం కూడా అత్యంత ప్రాధాన్యత కలిగినదేనని మామిడి సోమయ్య పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల అనేక మంది జర్నలిస్టులు చికిత్స పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందేందుకు హెల్త్ కార్డులు లేకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కొంతమంది జర్నలిస్టులు సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఇక చిన్న, మధ్య తరహా పత్రికల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని అన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో అనేక పత్రికలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా కొత్త ప్రకటనలు ఇవ్వడాన్ని కూడా నిలిపివేసిందని ఆరోపించారు. దీని ప్రభావం చిన్న పత్రికలపై తీవ్రంగా పడుతోందని, అనేక పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని, చిన్న మరియు మధ్య తరహా పత్రికలను అణిచివేసిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు.
ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త మీడియా పాలసీ తీసుకొస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఆ హామీల అమలులో స్పష్టమైన పురోగతి కనిపించడం లేదన్నారు.
ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టుల సమస్యలను కూడా ప్రభుత్వం గుర్తించాలని, జర్నలిస్టుల పట్ల ఎటువంటి వివక్ష చూపకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ అంశాలపై చర్చించి జర్నలిస్టులకు ఊరటనిచ్చే నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ధర్మపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**కరపత్రం ప్రతినిధి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మే20**
హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు గ్రామ సర్పంచ్ రమాదేవి – రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో రెండు వందల మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో కూలీలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు చల్లని మజ్జిగ అందించి వారి దాహార్తిని తీర్చడంతో పాటు వేసవి వేడిమి నుంచి ఉపశమనం కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ, కూలీల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గొట్టం రవి వర్మ, వార్డు సభ్యులు గొట్టం రమేష్, లావణ్య, సునీల్ కుమార్, మహాలక్ష్మి, కార్యదర్శి బి. భాస్కర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మునిగాల ప్రభాకర్, ఓరుగంటి యాదగిరి, బైరపాక బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్‌లో వడగాల్పుల హెచ్చరిక

- ఐదు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కమిషనర్ సూచన
- చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**దుండిగల్, మే 20: కరపత్రం ప్రతినిది**
తెలంగాణ రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత పెరిగే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుండిగల్ సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులపాటు వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు మధ్యాహ్న సమయంలో అత్యవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవపదార్థాలు తీసుకోవడంతో పాటు తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా ఉండాలని కోరారు. హీట్ స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యశాలను సంప్రదించాలని, ప్రజలందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ తెలిపారు.

## సెన్సస్ పనులు వేగవంతం చేయాలి: జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్

- ప్రతి ఇంటి వివరాలు గడువులోగా 100 శాతం నమోదు చేయాలని ఆదేశం
- క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచన

**కుత్బుల్లాపూర్, మే 20 కరపత్రం ప్రతినిది**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ బుధవారం గాజులరామారం సర్కిల్‌కు చెందిన సెన్సస్ సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహదేవపురంలోని బ్రైట్‌విల్లే స్కూల్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ సెన్సస్ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తమ పరిధిలోని ప్రతి ఇంటిని గడువులోగా 100 శాతం నమోదు చేసేలా సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. దేశ అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సేవల అమలు, సమర్థవంతమైన పాలనకు సెన్సస్ డేటా కీలక ఆధారమని పింకేష్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ ప్రాంతంలో విద్య, వైద్యం, గృహనిర్మాణం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు, నిధుల కేటాయింపులో ఈ గణాంకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. సర్వే నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు డేటా విశ్వసనీయతను కాపాడాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత సమాచార గోప్యతకు ఎలాంటి భంగం కలగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్‌వైజర్లకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు, సెన్సస్ నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# అమ్మతనానికే మచ్చ

- తన సుఖం కోసం కన్నబిడ్డను బలి తీసుకున్న కసాయి తల్లి




కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి
హైదరాబాద్‌లోని అల్వాల్‌లో వెలుగుచూసిన ఆరేళ్ల బాలిక తన్విక మృతి కేసు యావత్ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా భావించిన ఈ ఘటన వెనుక ఉన్న భయంకరమైన నిజాన్ని పోలీసులు వెలికితీశారు. తన స్వార్థం కోసం, అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందన్న కారణంతో కన్నతల్లే కాలయమురాలిగా మారి కూతురిని కడతేర్చిన వైనం అమ్మతనానికే మచ్చతెచ్చేలా ఉంది.
అల్వాల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో నివసించే శ్వేతకు ఆరేళ్ల కూతురు తన్విక ఉంది. గతంలో భర్తతో విడాకులు తీసుకున్న శ్వేత, మరొక వ్యక్తితో సహజీవనం చేస్తోంది. అయితే, రెండు రోజుల క్రితం తన్విక ఇంట్లో కనిపించకుండా పోయింది. కాసేపటికే ఇంటి ఆవరణలోని నీటి సంపులో బాలిక శవమై తేలింది. ఆ సమయంలో శ్వేత కన్నీరుమున్నీరుగా విలపిస్తూ, తన కూతురు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు సంపులో పడిపోయిందని అందరినీ నమ్మించింది.
స్థానికులు, బంధువుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదిక, శ్వేత ప్రవర్తనలో తేడాలను గమనించిన పోలీసులు ఆమెను గట్టిగా విచారించారు. పోలీసుల విచారణలో శ్వేత చెప్పిన నిజాలు విని అధికారులు సైతం నివ్వెరపోయారు. తన ప్రియుడితో కలిసి ఉండటానికి కూతురు అడ్డుగా ఉందని శ్వేత భావించింది. ఆడుకుంటున్న బాలికను పట్టుకుని బలవంతంగా సంపులోకి తోసేసింది. అంతటితో ఆగకుండా, చిన్నారి బయటకు రాకుండా సంపుపై ఉన్న భారీ మూతను బిగించేసింది. పాప చనిపోయిందని నిర్ధారించుకున్నాక, ఏమీ తెలియనట్టు నటిస్తూ పాప కనిపించడం లేదని గగ్గోలు పెట్టిందని పోలీసుల విచారణలో తేలింది.
కన్నకూతురిని చంపడానికి మనసు ఎలా ఒప్పిందంటూ స్థానికులు శ్వేతపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నవమాసాలు మోసి, పెంచి పెద్ద చేసిన తల్లే ఇంతటి ఘాతుకానికి పాల్పడటం నమ్మలేకపోతున్నాం అని కన్నీరు పెడుతున్నారు. ప్రస్తుతం నిందితురాలు శ్వేతను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కసాయి తల్లికి కఠిన శిక్ష పడేలా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్వ్యాజ్యమైన ప్రేమకు నిలువుటద్దం లాంటి అమ్మ మనసు, వావివరసలు మరిచిన అక్రమ సంబంధం వల్ల ఎంతటి క్రూరంగా మారుతుందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం.

## కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం -
## హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం

**కరపత్రం ప్రతినిది, జమ్మికుంట, మే 20:**
రాష్ట్ర ప్రభుత్వం కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కిషోర బాలికల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెప్మా, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఈ వైద్య శిబిరం నిర్వహించగా పెద్ద సంఖ్యలో కిషోర బాలికలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.
ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ మహోన్నత పటేల్‌లు కిషోర బాలికలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ హాజరై శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిషోర దశలో బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కిషోర దశలో శరీరంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయని, ఈ సమయంలో పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమని సూచించారు. ముఖ్యంగా ఐరన్, ప్రోటీన్లు, విటమిన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో మంచి ఆరోగ్యానికి దోహదపడతాయని వివరించారు.
అదేవిధంగా కిషోర బాలికలకు ఆరోగ్య సంబంధిత సందేహాలు, సమస్యలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సూచనలు చేశారు. బాలికలు తమ ఆరోగ్య సమస్యలను దాచుకోకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.
నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య



శిబిరం కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని కిషోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన సూచనలు, సలహాలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్‌వైజర్ అనిల్, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ, కొండపాక సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు రాధ, మంజుల, రజిత, మెప్మా సి.ఎల్.ఆర్పీలు జ్యోతి, ఇతర ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.
కిషోర బాలికల ఆరోగ్యంపై అవగాహన పెంపొందిస్తూ, భవిష్యత్ తరాల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందుతోంది.

# జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం అభివృద్ధి కానే కాదు

- పట్టణ పార్కుల జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం అభివృద్ధి కానే కాదు..
- అది పట్టణ జీవ భవిష్యత్తును నాశనం చేయడమే
- పర్యావరణ విద్యావేత్త రవి బాబు పిట్టల ఆవేదన.

**కరపత్రం ప్రతినిధి –హైదరాబాద్:** హైదరాబాద్ నగర గుండెకాయ లాంటి కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) పార్కు పరిధిలో 'అభివృద్ధి' పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై ప్రముఖ పర్యావరణ విద్యావేత్త, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ (ఔల్స్ ఎన్.జి.ఓ., టీజీ) సంయుక్త కార్యదర్శి రవి బాబు పిట్టల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని బలిపెట్టి చేసే పనులు నిజమైన ప్రగతి అనిపించుకోవని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతి అంటే కేవలం పచ్చదనం మాత్రమే కాదని, అది పక్షులు, జంతువులు, వృక్షాలు మరియు అమూల్యమైన జీవవైవిధ్యంతో కూడిన ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ అని గుర్తుచేశారు. చెట్లను నరకడం, వన్యప్రాణులను ఇబ్బంది పెట్టడం, వాటి సహజ ఆవాసాలను ధ్వంసం చేయడం అభివృద్ధి కాదు, అది ముమ్మాటికీ వినాశనమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవులే మన ఊపిరి అని, చెట్లు మనకు ప్రాణవాయువును, స్వచ్ఛమైన గాలిని, నీడను ఇస్తాయని రవి బాబు పిట్టల పేర్కొన్నారు. ఊపిరితిత్తులుగా పాత్ర వహిస్తూ




ప్రాణవాయువునందిస్తున్న పట్టణ పార్కుల జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం అభివృద్ధి కానే కాదు... అది మన భవిష్యత్తును నాశనం చేయడమే. పట్టణాల్లో ఉన్న పార్కులు కేవలం వినోద స్థలాలు కావు; అవి జీవవైవిధ్యానికి నిలయాలు, గాలి కాలుష్యాన్ని తగ్గించే సహజ శుద్ధి కేంద్రాలు, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే జీవనాధారాలు. చెట్లు, పక్షులు, జంతువులు, సూక్ష్మజీవులు కలిసి ఒక సమతుల్య పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయి. ఇలాంటి విలువైన ప్రకృతి సంపదను అభివృద్ధి పేరుతో తొలగించడం అనేది



శాస్త్రీయంగా, సామాజికంగా తప్పు. నిజమైన అభివృద్ధి అంటే ప్రకృతిని కాపాడుతూ ముందుకు సాగడం. కాబట్టి పట్టణ పార్కులను రక్షించడం మన అందరి బాధ్యత---ఇవే మన నగరాల ఊపిరితిత్తులు, మన ఆరోగ్యానికి ఆధారం, మన భవిష్యత్తుకు బలమైన పునాది అని రవిబాబు వాపోయారు.

పక్షులు, జంతువులు పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ఆహార గొలుసులో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అలాగే, పార్కులోని నీటి వనరులు వాతావరణాన్ని క్రమబద్ధీకరించడమే కాకుండా, భూగర్భ జలాలను రీచార్జ్ చేస్తూ జీవకోటికి ఆధారంగా నిలుస్తున్నాయని తెలిపారు. పర్యావరణానికి




మరియు ప్రజలకు హాని చేయని రీతిలో సాగే పర్యావరణ అనుకూలమైన సుస్థిర అభివృద్ధే నిజమైన ప్రగతి అని ఆయన స్పష్టం చేశారు. నేడు మనం ప్రకృతిని, జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తే, రేపు మన భవిష్యత్తును మనమే చేజేతులా నాశనం చేసుకున్నట్లవుతుందని ఆయన హెచ్చరించారు. కేబీఆర్ పార్క్ అనేది నిర్మాణ స్థలం కాదని, అది ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ అని గుర్తుచేస్తూ.. మన సహజ వారసత్వమైన ఈ పార్కును రాబోయే తరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేబీఆర్ పార్క్ పరిరక్షణకై, సుస్థిర అభివృద్ధి కోసం ప్రజలు, పర్యావరణ ప్రేమికులు అంతా ఏకమై గళమెత్తాలని పిలుపునిచ్చారు. పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేసి అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ.. అందరం కలిసి పచ్చని, ఆరోగ్యకరమైన, ఆనందకరమైన హైదరాబాద్‌ను నిర్మించుకునే అవసరముందని రవి బాబు పిట్టల కోరారు.

కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) పార్కు వంటి అర్బన్ పార్కులు జంట నగరాలకు ఆక్సిజన్‌ను సమకూర్చే ఊపిరితిత్తుల వంటివి అని, వాహనాలు మరియు పరిశ్రమల నుండి వెలువడే హానికర గాలి కాలుష్యాన్ని తమ పత్రాల ద్వారా పీల్చుకొని ప్రతిగా ప్రాణవాయువును విడుదల చేస్తాయని, పట్టణ వాతావరణంలో గాలిలో తేమ (భాస్పోత్సర్గం) పెంచి చల్లదనాన్ని కలిగిస్తూ ఉష్ణోగ్రతలను తగ్గించి ఆహ్లాదకరమైన వాతావరణానికి కారణమవుతున్నాయని పర్యావరణవేత్త రవిబాబు పిట్టల పేర్కొన్నారు; అంతేకాకుండా ఈ పార్కుల్లో ప్రతిరోజూ వేలాది మంది ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, యోగా, వ్యాయామం వంటి ఆరోగ్యకర కార్యకలాపాలు చేస్తూ తమ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని, మధుమేహం, రక్తపోటు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలను తగ్గించుకోవడంలో ఈ పచ్చటి ప్రదేశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పక్షుల కిలకిలారావాలు, సహజ వాతావరణం మధ్య సేదతీరుతూ స్నేహితులతో ముచ్చట్లు పెట్టుకోవడం ద్వారా మనుషుల జీవన నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు; ఇంత విలువైన పర్యావరణ సంపదను నాశనం చేయడం మూర్ఖత్వమని, ఈ అర్బన్ పార్కులను ఏ పరిస్థితుల్లోనైనా రక్షించడం మన అందరి తక్షణ బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

– రవిబాబు పిట్టల, ప్రముఖ పర్యావరణ విద్యావేత్త మరియు సంయుక్త కార్యదర్శి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ

# జమ్మికుంట బాలికల పాఠశాలలో కిషోర బాలికలకు ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభం

- ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారంపై అవగాహన

**కరపత్రం ప్రతినిధి, జమ్మికుంట, మే 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంట బాలికల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ శిబిరాన్ని ప్రారంభించి బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కిషోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. వైద్యులు మాట్లాడుతూ 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కిషోర బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్‌తో పాటు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం చాలా మంది కిషోర బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు కనిపిస్తున్న నేపథ్యంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కోసం



ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు వివరించారు. ముఖ్యంగా కిషోర దశలో శరీరంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయని, ఈ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమని చెప్పారు.

బాలికలు తమ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, ఐరన్ మరియు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.



బాలికలకు ఆరోగ్యానికి సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నేటి నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పరీక్షలతో పాటు అవసరమైన వైద్య సూచనలు, సలహాలు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి, డాక్టర్ మహోన్నత, ఏఎన్ఎం మంజుల, ఆశా వర్కర్లు, పాఠశాల సిబ్బంది, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ట్రాక్ సూట్స్ అందజేత

- ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం
- డాక్టర్ డి రఘురామన్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 20** ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని స్థానిక సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ అన్నారు. బుధవారం ఉదయం కరీంనగర్ లోని బోయవాడకు చెందిన దారం సుశీల ట్రస్ట్ సౌజన్యంతో ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ రఘురామన్ 2025 –26 సంవత్సరంలో ఉమ్మడి జిల్లా నుండి జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచిన అథ్లెట్స్ కు ట్రాక్ షూట్స్ అందజేసి వారిని సన్మానించి అభినందించినారు. ఎలాంటి క్రీడా నేపథ్యం లేని కుటుంబం నుండి వచ్చిన మెరికాలాంటి క్రీడాకారులను తీర్చిదిద్దిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్ కళ్యాణ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి .రాజగోపాల్ చారి ,కోచులు కిరణ్ కుమార్ ఐశ్వర్య గిలానిలను కూడా సన్మానించి అభినందించినారు. వివరాలకు వెళితే ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన కొడారి కొమరయ్య జాతీయస్థాయిలో పాల్గొనగా, కరీంనగర్ కు చెందిన మొగిలి వినయ్ 8సార్లు జాతీయస్థాయి పోటీలో పాల్గొనగా, మొగిలి వినయ్ జాతీయస్థాయి పాఠశాలలో పాల్గొనగా ,మరో అథ్లెట్ కాటారమునకు చెందిన మాలపతి జాతీయ స్థాయి జూనియర్స్ విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచినారని తెలిపారు. భవిష్యత్తులో వీరు మరింత మెరుగ్గా రాణించి ఉమ్మడి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ ఆకాంక్షించారు.

# జమ్మికుంటలో పోలీసుల సి.ఏ.ఎస్.ఓ ఆపరేషన్

- పత్రాలు లేని 8 బైకులు, 2 ట్రాక్టర్లు స్వాధీనం..
- నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్

**కరపత్రం ప్రతినిధి, జమ్మికుంట, మే 20:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణ, అనుమానాస్పద కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత స్థాయిలో సి.ఏ.ఎస్.ఓ (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు సైదాపూర్ ఎస్ఐ, ఎస్ఐ యూన్స్, ఎస్ఐ రవి తదితర అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు బృందం విలాసాగర్, తనుగుల, గండ్రపల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, రికార్డులు మరియు ఇతర అంశాలను పరిశీలించింది. గ్రామాల్లో పలు ప్రాంతాల్లో వాహనాలను నిలిపి పత్రాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు, బీమా పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్లు వంటి అంశాలను పరిశీలిస్తూ అధికారులు తనిఖీలు



నిర్వహించారు.

ఈ ఆపరేషన్ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 8 మోటార్ సైకిళ్లను, అలాగే 2 ఖాళీ ట్రాక్టర్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులు అవసరమైన పత్రాలను చూపించడంలో విఫలమవడంతో చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు.

పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధ్రువపత్రాలు ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. పత్రాలు లేకుండా వాహనాలు నడపడం వల్ల చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

సి.ఏ.ఎస్.ఓ కార్యక్రమాలు కేవలం వాహనాల తనిఖీలకే పరిమితం కావని, నేరాల నియంత్రణ, అనుమానాస్పద



వ్యక్తుల గుర్తింపు, అక్రమ కార్యకలాపాల నివారణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాలు మరియు పట్టణాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఇటీవల పలు ప్రాంతాల్లో వాహన చోరీలు, అక్రమ రవాణా, నిబంధనలు పాటించని వాహనాల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

గ్రామాల్లో నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీలతో ప్రజలు కూడా పోలీసుల చర్యలను అభినందించినట్లు సమాచారం. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ ముందుకు సాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# విజయవంతమైన కపిల్ విద్యా వారధి స్కాలర్షిప్ పరీక్ష



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 20** కపిల్ విద్యా భారతి గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్న స్కాలర్షిప్ అర్హత పరీక్ష 2025–26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో 520 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం నందు ఈ పరీక్ష నిర్వహించారు.సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు బల్మూరి కరుణాకర్ రావు, అప్పిడి రాజారెడ్డి మాట్లాడుతూ ఈ పరీక్షలో తెలంగాణలోని 19 జిల్లాల విద్యార్థులకు జరిగిన ఈ పరీక్షలో 595 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఎంపికైన విద్యార్థులకు కపిల్ విద్యావారధి వారు విద్యార్థులు కోరుకున్న రంగంలో స్థిరపడే వరకు ఉచితంగా భోజనం, వసతి , కాలేజీల ఫీజులు భరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వాహకులు సంగోజు సత్యనారాయణ చారి, నంది శ్రీనివాస్, కూర రమేశ్, గీకురు శ్రీనివాస్, శిశుమందిర్ కార్యదర్శి కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, శ్రీరామోజు సుభాష్, వకులాదేవి దితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ÷ర్ ఎక్సిటింగ్విషర్, ఎమ్జంగ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.